# హర్షము

శ్రీలు పొంగగ జీవగ్రయ్యె ప్రాణముల్ నిలుపన్

లహరుల తేలియాడ నీలినీడలు లేని జీవితమున్

క్షీరాబ్ధిపుత్రిక పుట్టుక మాకు కన్నులు విప్పారెన్

ప్రసూన సువాసనల్ మదిని వికసింప జేయ విస్తార

హరివిలాసములన్ మాకెరింగింపన్ జన్మమెత్తెన్ హ

ర్షించి మానసమున్ తెరిపించి ప్రేమ రసంబులన్

తలపుల తీపి తలుపులు పదిలంబుగాన్ దూరదేశమునన్

ఉంచెను మమ్ములందరిని ఆనందాబ్ధి తరగపైన్

డస్సిన మనస్సుల సేదదీర్చు చిరునవ్వుల చిన్నారికి

మలిమల చిలక వరములు చిలుక వ

ల్లికలల్లి వంశంబు దినదిన సంవృద్ధంబుగాన్

-కె. మంజులా రాణి, హైదరాబాద్